ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 09 జనవరి, 2026 | పేజీలు : 08

# పంటలకు సాగునీరు అందించడమే నా లక్ష్యం



ప్రజాపక్షం/జఫర్‌గడ్: ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే తన లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని సాగరం గ్రామ సమీపంలో చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3, ప్యాకేజీ 6 పనులను ఎమ్మెల్యే అధికారులు, నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే తన లక్ష్యమని, దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3 , ప్యాకేజీ 6 పనులను 2027 జూన్ నాటికి పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్యాకేజీ 6 ద్వారా జఫర్‌గడ్ మండలంలో సుమారు 10 వేల ఎకరాలకు సాగు నీరు అందనున్నదని తెలిపారు.దంసా కాలువ, చెరువు, జఫర్‌గడ్ చెరువుల మరమత్తులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సరే...నాణ్యతేదీ?



మేడారం జాతర పనుల్లో అధికారుల అలసత్వాన్ని క్యాష్ చేసుకుంటున్న కాంట్రాక్టర్లు

పకడ్బందీగా పనులను పర్యవేక్షించాలంటున్న ప్రజలు

ప్రజాపక్షం/ములుగు: ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికై రెండు వందల కోట్లకు పైగా గుడి నిర్మాణానికి అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేశారు. అప్పటి నుండి పనులు ప్రారంభం కావడంతో తక్కువ సమయంలో పనులు పూర్తి చేస్తున్నారు. కానీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసినప్పటికి నాణ్యత లోపంతో పనులు జరుగుతున్నాయని మేడారం జాతరకు వచ్చే భక్తులు వాపోతున్నారు. ఇంకా 20 రోజులే జాతర సమయం కావడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు పూర్తయితాయో లేవో అనే సందిగ్దంలో అధికారులు, కాంట్రాక్టర్లు ఆలోచన పడ్డారు. కోట్ల ఖర్చు చేసే అభివృద్ధి గుడి పనుల్లో క్యూరింగ్ కాకపోవడం వలన గుడి పనులు సంవత్సరాల తరబడి ఉంటాయో లేవోనని అనుకుంటున్నారు. ఎందుకంటే ప్రభుత్వం అభివృద్ధి కొరకు ఎన్నో కోట్లు ఖర్చు పెడుతుంది. కానీ తక్కువ సమయం ఉండే సరికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అందువలన పనుల్లో క్యూరింగ్ ఎక్కువ



మొత్తంలో జరగడం లేదని సమాచారం. అందుకే ప్రభుత్వం కోర్టు ఖర్చు చేసినప్పటికి మేడారం జాతర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నప్పటికి క్యూరింగ్ కాకపోవడం వలన అందరికి నాణ్యత లోపం ఏర్పడుతుందని సమాచారం.

**2022లో మేడారం జంపన్న వాగులోని చెక్ డ్యాములేవి?**

అప్పటి ప్రభుత్వం మేడారం వచ్చే భక్తులకు జంపన్న వాగులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కోట్ల ఖర్చుతో చెక్ డ్యామ్‌లను ఏర్పాటు చేసింది. కానీ ఆ చెక్‌డ్యాములు మరల తొలగించి ఇప్పుడు ఇసుక బస్తా చెక్ డ్యాంల రూపంలో వేస్తున్నారు. అప్పుడు ఖర్చుచేసిన డబ్బులు నేలపాలు అయినట్టేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**రాజుల పైనా రాళ్లపాలు..**

కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన జాతరకు గుడి అభివృద్ధి కొరకు కోట్ల ఖర్చు నిధులను విడుదల చేసి ఆ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టారు కానీ ఇదే ఆసరాగా చూసుకున్న కాంట్రాక్టర్లు మాత్రం ఇష్టం వచ్చిన రీతిలో పనులు చేపడుతూ సూర్యం కాకుండానే వేగవంతమైన పనులు చేయడం వలన నాణ్యల లోపం ఏర్పడుతుందని అలాగే కోట్ల చేసిన డబ్బులు రాజుల పైసా రాళ్లపాలయ్యిందని, ఇప్పటికైనా మేడారం జాతర అభివృద్ధి పనుల్లో నాణ్యత పనులు చేపట్టాలని ఇప్పుడు చేసే పనులు సంవత్సరాల తరబడి ఉండాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు వచ్చి దర్శం చేసుకునే విధంగా చూడాలని భక్తులు అనుకుంటున్నారు.

**భయం భయంగా భక్తులు సమ్మక్క సారక్క దర్శనం**

మేడారం జాతర అభివృద్ధి పనులు జరుగుతూనే ఉన్నాయి. మిషన్లతో దేశంలో నుండి వచ్చే భక్తులు సమ్మక్క సారక్కల గద్దెల వద్దకు చేరుకొని వారి మొక్కలను దర్శనంలో మిషన్లు వర్కర్లు మిషన్ల చప్పుడుతో భక్తులు భయం భయంగా దర్శనం చేసుకుంటున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు

# మాస్‌ప్రాక్టీస్ లేకుండా నిర్వహించాలి




కలెక్టర్ హైమావతి

ప్రజాపక్షం/సిద్దిపేట: ఇంటర్మీడియట్ పరీక్షలను ఏలాంటి మాస్ ప్రాక్టీస్ తావులేకుండ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఫిబ్రవరీ 25 నుండి మార్చి 18 వరకు ఉదం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై సంబంధిత అధికారులు ముందస్తు నమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈసంవత్సరం 20వేల 41 మంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 42 పరీక్ష కేంద్రాల ద్వారా పరీక్షలు రాయనున్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 9946, రెండవ సంవత్సరం విద్యార్థులు 10095 పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అందుకు అవసరమగు ఏర్పాట్లు ఇప్పటికే వేయటం జరిగిందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు కేటాయించిన విధులను వందశాతం నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రశ్నాపత్రాలను భద్రపర్చటం, పరీక్ష కేంద్రాలను తరలించటం పరీక్షలు పూర్తయిన తర్వాత పోస్టాఫీస్‌లకు జవాబు పత్రాలను తరలించటం, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయటం పోలీసు బాధ్యత అన్నారు. పరీక్ష రోజుల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 530 గంటల వరకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యాత్ శాఖ వారిని సూచించారు.. ఈకార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్‌రెడ్డి, అడిషనల్ డిసిపి కుషాల్కర్. డిఆర్‌డిఓ నాగరాజమ్మ. డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఈ విద్యుత్ చంద్రశేఖర్, ఆర్టీసి డిఎం భవభూతి, ఏఎఎం శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు కేటాయించిన నిధులు

# సంపూర్ణంగా వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/జనగామ : పాఠశాలలకు కేటాయించిన నిధులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఐడిఓసి హాల్‌లో జిల్లా విద్యా స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి తో పాటు పలువురు పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ ఆపర్, ఎంబియు, ఎఫ్ఎల్ఎన్, ఖాన్ అకాడమీ, ఫిసిక్స్‌వాలా, భౌతిక వసతులు, విద్యుత్ సౌకర్యం, నిర్మాణాలు వంటి వివిధ అంశాలపై సమీక్ష అవసరమన్నారు. గత నెలలో పోలిస్తే జిల్లాలో ఈ నెల పరోగతి సాంధించామన్నారు. అయినా ఇంకా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే రెండు నెల్లు ఎఫ్ఎల్ఎస్ సర్వే ఉన్నందున మార్చ్ నెల పదవ తరగతి పరీక్షల దృష్టిలో చాలా కీకం కానున్నందున అన్ని పనులు జనవరిలో పూర్తి చేయాలని సూచించారు. పిఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ పాఠశాలలు వాటికి కేటాయించిన నిధులు సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు.

రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పురోగతి బాగుందన్నారు. మరింతగా పురోగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కోఆర్డినేటర్లు అర్జున్, రాష్ట్ర క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనాథ్, రాష్ట్ర పిఎం పోషన్, జిల్లా కోఆర్డినేటర్లు, ఎంఇఓలు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీ పనులపై సమీక్ష**

జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీ పనులపై జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమీక్ష నిర్వయించారు. మున్సిపాల్టీలో కొనసాగుతున్న పనులు, పారిశుద్య నిర్వాహణ, తాగునీటి సరఫరా, ప్రజా సేవల అమలు, పెండింగ్ పనుల స్థితిగతుల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు మరింత మెరుగు పడేలా అన్ని శిభాగాలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిథ అధికారులకు సూచించారు. ఈ కార్యమ్రకంలో మున్సిపల్ కమీషనర్‌తో పాటు తహాశీల్దార్, పబ్లిక్ హెల్త్ డిఈ, ఎఇ తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 19 నుండి ఎంఏ తెలుగు సెమిస్టర్ పరీక్షలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ హంటర్ రోడ్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు సెమిస్టర్ పరీక్షలు 2026 జనవరి 19వ తేది నుండి ప్రారంభమవుతాయని జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు, రెండవ సంవత్సరం విద్యార్థులకు మూడవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న తెలిపారు. అలాగే రేపటి నుండి (జనవరి 10) నుండి జనవరి 17వ తేదీ వరకు సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులకు సెలవులు ప్రకటించడమైనదని తెలిపారు. తిరిగి 19వ తేదీ సోమవారం పీఠంలో జరిగే సెమిస్టర్ పరీక్షలకు హాజరు కావాలి తెలిపారు. ఇతర వివరాల కోసం 9989139136, 99894 17299 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/వేలేరు :** గ్రామీణ స్థాయిలోని ఉత్సాహవంతులైన క్రీడాకారులను ప్రోత్సహించి గ్రామీణ, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని ఉన్నత శిఖరాలను చేర్చడమే తెలంగాణ రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని వేలేరు మండల ఎంఆర్ఓ హెచ్ కోమి, ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న,ఎంఇఓ మొగిళిచెర్ల చంద్రమౌళి అన్నారు. గురువారం సిఎం కప్ 2026 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో ప్రారంభమైన ర్యాలీ వేలేరు మండలంలోని సోడశపల్లి,మల్లికుదుర్ల, వేలేరు గ్రామాలలో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేపట్టిన సిఎం కప్ 2026 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని నిర్వహించడం జరుగుతోందని అన్నారు. గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులు ఈనెల 17, నుండి 22 వరకు గ్రామస్థాయి, 28, 31మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజకవర్గ స్థాయి,10 నుండి 14వరకు జిల్లా స్థాయి, 19 26 వరకు రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొని విజేతలైన వారు జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి లేవల్‌కు ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తోంది కనుక ఈసదవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండలప్రజలను ఉద్దేశించి తెలిపారు.

కార్యక్రమంలో ఎంఆర్ఓ కోమి, ఎంపడిఓ లక్ష్మీ ప్రసన్న, ఎంఇఓ చంద్రమౌళి, ఎసై ఎ సురేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు, జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యుడికి కామధేను అవార్డు

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు గంట ఆనందంకు కామధేను అవార్డు లభించింది.విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ ఆధ్వర్యంలో 35 రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి ఎంపిక చేస్తున్న క్రమంలో హైదరాబాద్‌లో నిర్వహించిన అవర్డు ప్రధాన కార్యక్రమంంలో ఆయుర్వేదంలో విశిష్ట సేవలందించిన ఆనందంకు హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా అవార్డును అందించారు.

ఈ సందర్భంగా కరనా మహమ్మారి నివారణకు ఆయుర్వేదం ద్వారా వందును అందించిన ఆనందను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.

## పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర–2026 డైరీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఆయిల్ ఫీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆవిష్కరించారు.తొలుత మరణించిన పోలీస్ అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం పోలీస్ సంక్షేమ సంఘం సభ్యులకు హెల్త్ కార్డ్స్ పంపిణీ చేసి డైరీ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం జీవితాంతం అంకితభావంతో సేవలందించిన విశ్రాంత పోలీసు అధికారుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. విధి నిర్వహణలో ప్రజల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిన పోలీసు అధికారులు సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. విశ్రాంతి అనంతరం కూడా సంఘాల ద్వారా ఐక్యంగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే, నూతన సంవత్సరం–2026 విశ్రాంత పోలీసు అధికారులందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘానికి 5 లక్షలు విరాళం అందజేస్తానని అన్నారు. అదే విధంగా సంఘానికి భవన స్థలం కోసం స్థానిక ఎమ్మెల్యేతో కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. మీరు అంతా తన కుటుంబ సభ్యులని, మీకు ఏ అవసరాలు ఉన్నా తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రారంభం




**ప్రజాపక్షం/ వరంగల్ లీగల్ :** ములుగు జిల్లా పరిధిలోని బాలనేరస్థుల కేసులను విచా రించేందుకు జువెనైల్ జస్టిస్ బోర్డు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ తెలిపారు. గురువారం బాలరక్ష భవన్ లో ఆమె జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. 18 ఏళ్లు వయసులోపు బాలలు నేరం చేస్తే వాటిని జువెనైల్ జస్టిస్ బోర్డులో విచారణ జరిపిస్తామన్నారు. ప్రతి బుదవారం ప్రిన్సిపాల్ మెజిస్ట్రేట్ గుంటి జ్యోత్స్న ఆధ్వర్యంలో కేసుల విచారణ జరిపించి వారి లో మార్పుకు కృషి చేస్తారని తెలిపారు. బాలలు ఎవరైనా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్. ఎస్.ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టీ. కన్యాలల్, అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్ మధులిక తేజ, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు మేరుగు సుభాష్, జిల్లా సంక్షేమశాఖ అధికారి తుల రవి, ఉమ్మడి జిల్లా ప్రోబేషన్ అధికారి ఏ. రమణ మూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి.ఎహ్ వేణుగోపాల చారీ, ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతీ, పి.పి లు, శంకర్, రాంసింగ్, న్యాయవాదులు, పిల్లల పరిరక్షణ అధికారి ఓంకార్, చైల్డ్ లైన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ అన్నారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు.విద్యార్థులకు రోజు వారి పాఠశాల మెనూ ఆధారంగా ఆహార నాణ్యత సరిగా అందుతున్నాయా లేదా అని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సిబ్బందిని వంట కూరలను మంచిగా వండాలని హెచ్చరించారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.విద్యార్థులకు క్రీడా సామగ్రి ని అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి,మాజీ యస్‌యంసి చై ర్మన్ చీకుర్తి రమేష్, వార్డు మెంబర్లు బానోతు సునీల్ గవాస్కర్,నల్ల కోటి,కాంగ్రెస్ మండల నాయకులు జాకీర్, అన్నేవెన శ్రావణ్, మిలుకురి యుగేందర్,బుస్సా గణేశ్, బానోతు రాజేందర్ తదితరలు పాల్గొన్నారు.

## పరిపాలన విభాగం తక్షణమే స్పందించాలి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ అధికారులు, సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలపై పరిపాలన విభాగం తక్షణమే స్పందించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగం వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పరిపాలన విభాగం కార్యాలయములో తనిఖీలు చేపట్టారు. తనిఖీలు సిపిఓ కార్యాలయమునకు చేరుకున్న కమిషనర్‌కు అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ పరిపాలన విభాగం కార్యాలయములోని బడ్జెట్, ఎస్టాబ్లిష్‌మెంట్, పే, జనరల్ సెక్షన్లతో పాటు యం,ఎస్ సెక్షన్లు, ఇన్‌వర్డ్, ఆవుట్ వర్డ్‌లను పోలీస్ కమిషనర్ సందర్శించి సంబంధిత సెక్షన్ అధికారులు నిర్వహిస్తున్న విధులు అలాగే అ సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధులకు సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేసారు. ముఖ్యంగా సిబ్బందికి సంబంధించి శాఖపరమైన సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై సంబందిత సెక్షన్ అధికారులు తీసుకుంటున్న చర్యల వివరాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో అదనపు డిసిపి రవి, పరిపాలన విభాగం ఏ.ఓ సంపత్, సెక్షన్ సూపరింటెండెంట్లు రమేష్,యాకూబ్ బాబా,సంధ్య,జలజ,రమాదేవి,సురేందర్‌తో పాటు ఇతర పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.

## రాజయ్యను అభినందించిన సర్పంచ్ కవిత



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన వికలాంగురాలికి ట్రై సైకిల్ ను వికలాంగుడు తాడం రాజయ్య అందజేయడం పట్ల గ్రామ సర్పంచ్ కదురు కవిత తిరుపతి అభినందించారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సహకారంతో తాను ట్రై సైకిల్ కొనుగోలు చేశానని, తాము కూడా తోటి వికలాంగులకు సహాయ, సహకారాలు అందించడం కోసం మా వంతు ప్రయత్నం చేస్తామని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ సారథ్యంలో వికలాంగుల కోసం త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా రాజయ్య తెలిపారు. రాజయ్య చేసిన సహకారం మరువలేనిదని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడెం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి వెంకటేశ్వర్లు, జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

## మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ చేయూత

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో అనారోగ్యానికి గురైన పలువురికి మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు సుహాసిని గురువారం ఆర్థిక సాయంతో పాటుగా పండ్లు కోడి గుడ్లు అందించారు.వంగర గ్రామంలో అనారోగ్యానికి గురైన రజనీకాంత్ కుమారుడు చింటూ కు రూ.20 వేలు, మల్లమారి శ్రీనివాస్ కు రూ.10వేలు బత్తినీ రాజయ్య కు రూ.2500, రొడ్డ కొమురమ్మ కి రూ.2500 అందించినట్లు సుహాసిని తెలిపారు. ఈ సందర్భంగా మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ పేదకుటుంబాలకు చెందిన వారు అనారోగ్యానికి గురి కావడంతో వారికి కాసింత అండగా నిలవాలనే ఉద్దేశంతో తమ సొసైటీ ఆధ్వర్యంలో వారికి వైద్య ఖర్చులతో పాటుగా పండ్లు అందించినట్లు తెలిపారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్వరూప, రజిత,స్వప్న పాల్గొన్నారు

## హనుమకొండలో మొబైల్ మెడికల్ క్యాంప్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సాయిబాబా మందిరంలో గురువారంనాడు బిర్లా ఫౌండేషన్, స్మైల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ మెడికల్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 170 మంది భక్తులకు డాక్టర్ సిద్ధార్థ వైద్య పరీక్షలు నిర్వహించగా అవసరమైన వారికి సిబ్బంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం చైర్మన్ మతుకుపల్లి హరగోపాల్, ధర్మకర్త శ్రీనివాస్‌తో పాటు మెడికల్ క్యాంప్ ఆఫీసర్ నవీన్ సిబ్బంది సరిత ,లక్ష్మి జగదీష్ లతోపాటు ఆర్కా ప్లే స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ స్రవంతి మందిర సిబ్బంది సాయి కృష్ణ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ధర్మకర్త శ్రీనివాస్ తెలిపారు.

## కాళోజీ సెంటర్‌లో ఉద్యమకారుల నిరసన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ కాళోజీ సెంటర్లో తెలంగాణ ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల కు ముందు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి జైలుకు వెళ్లి కేసుల పాలైన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 20వేల రూపాయల పింఛన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఏండ్లు గడిచినా ఇంత వరకు అమలు చేయలేదని, తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపాలని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రోతు సంపత్, గుగులోత్ విజయ్, మచ్చ రమేష్, మిర్యాల బెనర్జీ, రాయపురం హరీష్, సంపత్, పున్ని చిరంజీవి, రవి, రఘు, పాల్గొన్నారు.

# రోడ్డు, ఫైర్ సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ అధ్యక్షతన ప్రైవేటు పాఠశాలల వాహనాలు,ఆటో డ్రైవర్స్,కు వైద్య పరీక్షలు నిర్వహించి రోడ్డు, ఫైర్ భద్రతలపై అవగాహన సమీక్షా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక వాహన డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా పాటించాలని, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, పాటిస్తూ, వాహనాల ఓవర్టేక్ చేసే సమయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక డ్రైవర్ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని,డ్రైవింగ్ చేసే క్రమంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని, టు వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఇతర హెవీ వెహికల్స్ నడిపే డ్రైవర్స్ సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. పాఠశాలల వాహనాలను క్రమం తప్పకుండా ఫిట్నెస్ ఉండే విధంగా నిత్యం తనిఖీలు చేసుకోవాలన్నారు.వాహనాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎప్పటికీ సిద్ధంగా ఉంచుకోవాలని అనుకోని పరిస్థితులలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అగ్ని ప్రమాదాలను నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి టి .మోహన్ రావు, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి,సాయి చరణ్, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, వైద్యాధికారులు, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మద, డ్రైవర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాములు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026, 2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశం కోసం పోస్టర్లను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ల్యాబ్ సౌకర్యాలు కలిగి ఉంటుందన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రవేశాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ రావుల సునీల్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ వై.రవీందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు డాక్టర్ జి.సుజాత, డాక్టర్ వాల్యా, డాక్టర్ పార్వతి, సూపరింటెండెంట్ ఏవీఎన్ మురళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి

**ప్రజాపక్షం/తొర్రూరు:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ సేఫ్టీలో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని, హెల్మెంట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిని, సరైన ధృవ పత్రాలు లేని వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణ కిశోర్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. వాహనాల ధృవపత్రాలు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని వాహనదారులతో హామీ తీసుకున్నారు. ఈ తనిఖీలో సీఐ గణేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ కలిగిన పత్రిక ప్రజాపక్షం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రజల ఆదరణ కలిగిన పత్రిక ప్రజాపక్షం అని తహశీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎస్ఐ శ్రీదేవి అన్నారు. మండ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్లో వారిచే ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజల గొంతుగా వినిపిస్తున్న ఏకైక పత్రిక ప్రజాపక్షం అన్నారు.నిజాలను నిర్భయంగా రాసి ప్రజా సమస్యలను పాలకుల, అధికారుల దృష్టికి ప్రజావారధిగా తీసుకువెళుతుందన్నారు. ప్రజాసమస్యలపై పరిష్కారానికి దోహదపడే విధంగా ప్రజాపక్షం పత్రిక మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్‌రెడ్డి, పింగిలి జగన్మోహన్‌రెడ్డి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, భూక్య ధనుష్, కుర్ర మల్లయ్య, దండం శ్రీనివాస్, బైకాని బాలరాజ్, బృంగి శివకుమార్, చిలువేరు లింగం, దామెర ప్రభుదాస్, పండుగ కనకయ్య, బత్తిని సురేందర్, ఆవుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోషన్ కల్పించుటకు లక్ష డిమాండ్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రమోషన్ కల్పించేందుకు భూపాలపల్లి జిల్లా ఇంచార్జి డిడబ్ల్యూ మల్లీశ్వరి లక్ష రూపాయలు డిమాండ్ చేసారని నాకు లక్ష రూపాయలు ఇచ్చే స్తోమత లేదని నిరుపేద కుటుంబానికి చెందినవ్యక్తినని చెప్పడంతో అన్యాయంగా ప్రక్క గ్రామానికి చెందిన మరో ఆయా దుర్గం లక్ష్మి దగ్గర నాలుగు లక్షలు లంచంగా తీసుకుని కాసింపల్లి అంగన్వాడీ టీచర్గా పోస్టు ఇచ్చారని బాధితురాలు ఆయ గుండ్ల అరుణ ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం బాధితురాలు గుండ్ల అరుణ భూపాలపల్లి సిడిపిఓ కార్యాలయం ఆవరణలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా బాధితురాలు గుండ్ల అరుణ విలేఖరులతో మాట్లాడుతూ తాను కాసిం పల్లి అంగన్వాడీ కేంద్రం 2 లో పదైదు సంవత్సరాలుగా ఆయాగా విధులు నిర్వహిస్తున్నాను కాసిపల్లి అంగన్వాడీ సెంటర్ 1 లో టీచర్గా విధులు నిర్వహించిన ఝాన్సీ గత కొన్ని ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది ఈ క్రమంలో జంగేడు సెక్టార్ సూపర్వైజర్ అరుణ భూపాలపల్లి సిడిపిఓ ఇంచార్జి డిడబ్ల్యూ మల్లీశ్వరి కాసింపల్లి అంగన్వాడి సెంటర్ 1లో టీచర్ పోస్టు ఖాళీగా ఉందని పదవ తరగతి పాసైన ఆయాలకు ప్రమోషన్ కల్పించి టీచర్ పోస్టులు అందిస్తామని అర్హులైన ఆయాలు దరఖాస్తు చేసుకోవాలని తనకు చెప్పడంతో తాను కాసింపల్లికి చెందిన స్థానికురాలినని పదవతరగతి పాసై ఉన్నాను తాను అన్ని విధాలుగా అర్హురాలను కాబట్టి అంగన్వాడీ సెంటర్ 1 టీచర్ పోస్టుకు సిడిపిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నానని అన్నారు.ఈ క్రమంలో భూపాలపల్లి సిడిపిఓ ఇంచార్జి డిడబ్ల్యూ మల్లీశ్వరి తనను ఇటీవల సిడిపిఓ కార్యాలయానికి పిలుచుకుని తనకు రూపాయలు ఒక లక్ష ఇస్తేనే కాసింపల్లి అంగన్వాడీ సెంటర్ 1 టీచర్ పోస్టు ఇస్తాను అని కాసింపల్లి అంగన్వాడీ సెంటర్లో టీచర్ పోస్టు కల్పించేందుకు తన వద్ద లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసిందని అన్నారు. తాను దరఖాస్తు చేసుకున్నప్పటి నుండి తనను డబ్బులు ఇవ్వాలని సిడిపిఓ మల్లేశ్వరి వేధింపులకు గురి చేసిందని అన్నారు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని లంచాలు తీసుకుని ప్రమోషన్ల పేరుతో ఆయాలకు టీచర్ ఉద్యోగాలు ఇస్తున్న సిడిపిఓ ఇంచార్జి డిడబ్ల్యూ మల్లీశ్వరి పై చట్టపరమైన చర్యలు తీసుకుని స్థానికురాలినై అన్ని విధాల అర్హురాలినైన తనకు కాసింపల్లి అంగన్వాడి సెంటర్ 1 టీచర్ పోస్టు ఇచ్చి తనకు న్యాయం చేయాలని ఆయా గుండ్ల అరుణ కోరారు.

# డ్రైవర్లు రవాణా చేస్తూ నిర్లక్ష్యం చేయవద్దు



**ప్రజాపక్షం/కమలాపూర్:** ఆటో, ట్రాక్టర్ ఇతర వాహనాలు నడిపే డ్రైవర్ పాటలు వింటూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నిర్లక్ష్యం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి డ్రైవర్లకు సూచించారు. గురువారం మండలంలోని గూడూరు ఐకెపి సెంటర్ వద్ద వాహనాలతో వచ్చిన ట్రాక్టర్, ఆటో డ్రైవర్లకు నేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్ లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వాహనాలకు రెడ్ రేడియం స్టిక్కర్ లు అంటించి ప్రమాదాల నివారణకు స్టిక్కర్ లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి డ్రైవర్ ఇన్సూరెన్స్, ఫిట్నెస్ కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని, అతి వేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. యాక్సిడెంట్ కు గురైన వ్యక్తులతో పాటు వారి కుటుంబాలు ప్రమాదానికి గురి చేసిన కుటుంబాలు కూడా రోడ్డున పడే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రతి వాహనదారుడు కుటుంబంతో దిగిన ఫోటోలను పోలీసులకు అందజేస్తూ వాటిని స్టిక్కర్ రూపంలో తయారు చేయించి మీ కుటుంబ బాధ్యతను గుర్తు చేసేలా అట్టి స్టిక్కర్లను వాహనాలకు అంటించడం జరుగుతుందన్నారు. భద్రత, బాధ్యత మీరే తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# నాసిరకం ఆయిల్, సరుకులతో క్రీడాకారులకు భోజనం



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ రాష్ట్ర స్థాయి క్రీడల సమ్మేళన 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు గిరిజన సంక్షేమ శాఖ బాలిబాలికలకు క్రీడలు నిర్వహిస్తుంది. ఈ క్రీడల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని, రాష్ట్ర స్థాయి క్రీడల్లో క్రీడాకారులకు అందిస్తున్నటువంటి ఆహారంలో నాణ్యత లోపం ఉందన్న సమాచారంతో ప్రజాపక్షం రిపోర్టర్ అక్కడికి వెళ్ళి పరిశీలించగా కనిపించిన నాణ్యత లేని ఊరు పేరు లేని నూనె వాడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ విషయంపై అక్కడ ఉన్న వార్డెన్లను వివరణ కోరగా ఇది పూర్తిగా ఐటిడిఏ పరిధిలోని జిసిసి డిఎం, మేనేజర్ ఇన్‌చార్జికి తెలుసునని వారు సమాధానం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై సంప్రదించబోగా బిజీగా ఉన్నాను రేపు కలవండి అని ఆమె సిబ్బందితో చెప్పించారు. ఫ్రీడన్, సన్ఫ్లవర్ ఆయిల్ సప్లయి చేయాలి ఉండగా సుప్రీమ్ అనే ఒక ఊరు పేరు లేని నాణ్యత రహితమైన ఆయిల్ని క్రీడా విద్యార్థులకు వండే వంటల్లో వాడుతున్నారు. వీరు లెక్కల్లో చూపించే సామాగ్రి ఒకటి ఉంటే సప్లయి చేసేది మాత్రం నాణ్యత లేని ఆయిల్ బియ్యం, రైస్ వాడుతున్నారు. ఐటిడిఏ పిఓ నాణ్యమైన వస్తువులు వాడాలని క్రీడాకారులకు మంచి ఆహారం అందించాలని సదుద్దేశ్యంతో చెప్పిన కూడా జిసిసి వారు నాణ్యతలేని వస్తువులను సప్లయి చేస్తూ క్రీడాకారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.

# గంజాయి సాగు చేస్తే జైలు శిక్ష

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధి నర్సింహులపేట మండలంలోని వ్యవసాయ ప్రాంతంలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, చట్టప్రకారం కేసు నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ గంజాయి సాగుచేస్తే జైలు శిక్ష తప్పదని, గంజాయి అక్రమ సాగు అడ్డుకట్ట వేసేందుకు సీఈఐఎస్,స్పెషల్ పార్టీ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మహబూబాబాద్ జిల్లా పరిధిలో గంజాయి అక్రమ సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించేందుకు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో భాగంగా డ్రోన్ల సహాయంతో వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, ఒంటరి పొలాలు, దూర గ్రామ ప్రాంతాలపై రైతులకు ఇబ్బంది లేకుండా గగనతల పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుంది.గంజాయి లాంటి మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతూ జిల్లా మొత్తం జల్లెడ పట్టే విధంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సాగుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించడం, పాత గంజాయి నేరస్తులు, గంజాయి విక్రయించే వ్యక్తులు, అక్రమ రవాణా మార్గాలు, గంజాయి నిల్వ చేసే ప్రాంతాలు, విక్రయ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు ఎస్పి తెలిపారు. గంజాయి అక్రమ సాగు, రవాణా, నిల్వ, విక్రయం, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తూ, ఎవరైనా ఈ అక్రమాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఈఐఎస్ బృందాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో రాత్రి పగలు తేడా లేకుండా పని చేస్తూ గంజాయి అక్రమాలను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ, ప్రజల సహకారంతోనే గంజాయి రహిత మహబూబాబాద్ జిల్లా సాధ్యమవుతుందని తెలిపారు.

# మేడారం మహాజాతరను అధికారులు సమన్వయంతో విజయవంతం

**ప్రజాపక్షం/ములుగు:** శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను జోనల్, సెక్టార్స్ అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలో భాగంగా మేడారం జాతరలో విధులు నిర్వహించనున్న జోనల్, సెక్టార్స్ అధికారులకు గురువారం మేడారం హరిత హోటల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావుతో కలిసి శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతర ప్రాంతాన్ని సమగ్రంగా 12 జోన్లుగా విభజించి, వాటికి సంబంధించిన 62 మంది జోనల్ అధికారులకు, అలాగే 51 సెక్టార్లకు చెందిన 179 మంది సెక్టార్ అధికారులకు నియమించడం జరిగిందని తెలిపారు. జాతర సమయంలో చేపట్టాల్సిన బాధ్యతలు, నిర్వహణ విధానం, ప్రజల భద్రత, రవాణా నియంత్రణ, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి అధికారికి స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన ఎస్ఓపి మాన్యువల్‌ను అందజేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా జనసందోహాన్ని పర్యవేక్షించడంతో పాటు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు మాస్టర్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని అన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని, ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ , సెక్టార్ అధికారులు, పాల్గొన్నారు.

# బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ నిమిత్తం శిక్షణా కార్యక్రమం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎంపియుపి స్కూల్స్09, హైస్కూల్స్92, మొత్తం ఎంపిక చేయబడిన 101 పాఠశాలలోని బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ నిమిత్తం శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2025 నుండి మార్చ్ 2026 మధ్యలో (03) నెలలు పాటు నిర్వహించడానికి సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారము తాత్కాలిక పద్ధతిలో శిక్షకులను ఎంపిక చేయుటకు గాను వారి నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత ధృవ పత్రాలు ఈనెల 09 నుండి 12 వరకు స్వీకరించుటకు జిల్లా మహబూబాబాద్ డిఇఓ. కార్యాలయంలో సమర్పించవలసినదిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తెలిపారు.

# టెట్‌ను మినహాయించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** టెట్‌ను మినహాయించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని ప్రభుత్వ విద్యకు నష్టం కలిగించే జాతీయ విద్యావిధానం ఎన్ఈపీని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత విలీనాలను ఆపాలని, ఎన్‌పీఎస్, సీపీఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రాథమిక ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, తదితర డిమాండ్లతో అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 9వ తేదీన రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిస్ ధరించి కేంద్రానికి నిరసన తెలియజేయాలన్నారు. ఈ పోరాటానికి అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జయప్రకాశ్, హేమలత, శ్రీనివాస్, బాధ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్, కృష్ణ, కృష్ణమూర్తి, యాదవరెడ్డి, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నీలకంఠం, శ్రీనివాస్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి చెందిన సంఘటన అంబట్‌పల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన వడ్ల వినోద్ 29వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడని,రోజులాగే వ్యవసాయ పనుల నిమిత్త తన ట్రాక్టర్‌తో పలం పనులు చేసుకుంటుండగా పొలం గట్టు ఎక్కించే క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందినట్లు ఎస్సై సాయి శశాంక్ తెలిపారు.ట్రాక్టర్ పడడంతో తీవ్రగాయాలపాలైన వినోద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య వడ్ల మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు, టీ షర్ట్ వితరణ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత నాగోల్ రిటైర్డ్ ఏసిపి దేవదాస్ టై, బెల్టులు, టీ షర్ట్‌లు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. అదే క్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాచర్ల శ్రీకాంత్ మాధురి పాఠశాలకు రెండు అల్మారాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జి పద్మ, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు బొమ్మన తిరుపతి రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం గ్రీన్‌వుడ్, సాన్‌మారియా స్కూళ్లలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ వుడ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు దిశా నిర్దేశం జారీచేయడం జరిగింది. అదేవిధంగా సాన్ మారియా స్కూల్లో మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ తనిఖీల సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులను కోర్టుకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన విద్యార్థులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు స్వయంగా తయారుచేసిన గ్రీటింగ్ కార్డ్స్‌ని గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్‌లకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో ఉండాలని విద్యార్థులను వారు దీవించారు.

## రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రతి రైతు తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పెద్దమడూర్ క్లస్టర్ ఏఈవో నల్లా భాస్కర్ సూచించారు. గురువారం మండలంలోని చిన్నమడూర్‌లో ఆయన రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైదం జోగేశ్వర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని ఏడునూతుల లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఈరంటి భాస్కర్, ఏడునూతుల (శ్రీతిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్) కొడకండ్ల వారి సహకారంతో మొత్తం 120 టీషర్ట్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో తాజాగా ప్రవేశపెట్టిన హౌస్ విధానం ప్రకారం ఎల్లో 30 , గ్రీన్ 30, రెడ్ 30, బ్లూ 30 ప్రతి హౌస్‌కు సమానంగా విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత, జట్టు భావన పెంపొందించబడుతాయన్నారు. సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం చేసిన దాత ఈరంటి భాస్కర్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, విద్యార్థుల ఆత్మవిశ్వాసానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నారబోయిన యాకయ్య, ఉపాధ్యాయులు కమల్ కుమార్, రాంబాబు, ఈర్య, మమత, సోమేశ్వర్, జి రజిత, యాదగిరి, విజయ , కవిత, భాస్కర్, విజయశ్రీ పాల్గొన్నారు.

## ప్రతిభను వెల్లికితీయడం కోసమే సిఎం క్రీడల పోటీలు




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపాలనే సంకల్పంతో సిఎం కప్ 2025,26 ఏర్పాటు చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవర ణం లో ఎమ్మెల్యే గండ్ర సిఎం కప్ క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామాల్లో ఉన్న క్రీడాకారు లలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర స్థాయి వేదికకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కీడలను జీవితంగా మార్చుకునే ఆవకాశాన్ని యువతకు అందిస్తామన్నారు. ప్రతిభ వున్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి ,జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్,క్రీడల శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి ప్రభుత్వాలు

**ప్రజాపక్షం / భూపాలపల్లి :** గత 10 ఏళ్ల గా బిఆర్ఎస్ అవినీతి చేసిందని,మళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందరావు ఆరోపించారు.గురు వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సంటర్లో బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక స్వాగత సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.దేశంలో 12 సంవత్సరాలుగా ఎలాంటి అవినీతికి తావులేకుండా దేశాన్ని మోడి పాలిస్తున్నారని అన్నారు.ఈ రోజు కేంద్ర నిధులతోనే గ్రామాలు మున్సిపాల్టీలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు.భూపాలపల్లికి నాలుగు లైన్ల హైవే రోడ్ల విస్తరణ జరుగుతుందని,బిజెపి ద్వారానే ఉమ్మడి వరంగల్ జిల్లా లో మామునూరు ఏయిర్ పోర్టు,కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాకటరీ, రామప్ప టెంపుల్ అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం బిజెపితో నరేంద్ర మోడి నాయకత్వంలో అభివృద్ధి జరిగిందన్నారు.రాష్ట్రంలో రెండు పార్టీల పాలనను ప్రజలు చూశారని,మీకు అందుతున్న వివిధ రకాల పథకాలు కేంద్రం నుండి సన్నా బియ్యం,సిసి రోడ్లు,వైకుంట ధామాలు, డంపింగ్ యార్డులు అనేక అభివృద్ధి పథకాలు కేంద్ర నిధులేనని అన్నారు. భూపాలపల్లి ప్రాంతం ఉద్యమాల గడ్డ అని ఈ ప్రాంత సింగరేణి కార్మికులు ఉన్నారని ఒక్క సారి ఆలోచించి భూపాలపల్లి చైర్మన్ గా బిజెపిని గెలిపిస్తే అన్ని విధాలుగా భూపాలపల్లి ని అభివృద్ధి చేసి చూపిస్తామని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపించాలని రామచందర్ రావు కోరారు.బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి,భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ..గతంలో మాజీ ఎమ్మెల్యేపై ఇప్పుడు గెలిచిన సత్యనారాయణరావు బొగ్గు దొంగ ఇసుక దొంగ, భూకబ్జాకోరు అని మాట్లాడే ఆయన ఈ రోజు గెలవగానే నోటికి జిప్ ఎందుకు పెట్టుకున్నారో ప్రజలకు తెలపాలన్నారు.గతంలో సిఎస్ ఆర్ నిధుల గురించి మాట్లాడే సత్యనారాయణరావు ఇప్పుడెందుకు నోరు మెదపడంలేదని,అవినీతి పాలన అందిస్తానని దేవుని గుళ్లో ప్రమాణం చేసిన ఆయన మాటలేమయ్యామని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రజలు రమణారెడ్డి, సత్యనారాయణ రావు ఇద్దరి పాలన చూశారని రాబోయో మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కౌన్సిలర్‌ల ఆశీర్వదించాల ని, భూపాలపల్లి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగురవేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశీధర్ రెడ్డి,వెన్నంపెల్లి పాపయ్య,నాగపూరి రాజమౌళి,కన్నం యుగేందర్,దొంగల రాజేందర్,మధుసూదన్ రెడ్డి,గీస సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం పెద్ద సార్ ఔ టాఫ్ కవరేజ్

**ప్రజాపక్షం/గూడూరు:** ఆ సారు గురుకులానికి పెద్దసారు అయితే ఎప్పుడు ఎవరడిగినా అవుట్ ఆఫ్ కవరేజ్ అనే మాటే వినబడుతుంది.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో నిర్లక్ష్యం అధికారుల అవినీతి రాజ్యమేలుతున్నట్లు గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల నిర్వాహకులు భాధ్యతగా ఉండాల్సి ఉండగా ఉదాసీనత ప్రదర్శించడమే కాకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ ఆర్థికంగా వారి వనరులను సైతం వాడుకుంటున్నట్లు తెలిస్తుంది.కింది స్థాయి సిబ్బందితోనే హాస్టల్ నిర్వహణ జరుగుతుండగా ఎప్పుడు ఎవరెళ్లి అడిగిన సార్ పని అని చెప్పి ఇన్చార్జ్ చెవుతున్నాడు తప్పకుండా సార్ ఎప్పుడు హాస్టల్లో ఉండడు అయితే హాస్టల్స్‌కు రావలసిన నిధులలో మాత్రం సార్ చేయి మాత్రం తప్పకుండా ఉంటుంది.ప్రభుత్వ నిబంధనల మేరకు ఆశ్రమ పాఠశాలలో మెనూ పాటించాల్సి ఉండగా వారంలో నిర్ణయించి విధంగా విద్యార్థులకు మెనూప్రకారం పుడ్డు అందించాలి కానీ అవి ఏమి పాటించడం లేదు వాస్తవానికి నెలకు ఇరుసార్లు చికెన్ నాలుగు సార్లు మటన్ వారానికి రెండుసార్లు గుడ్డు పెట్టాల్సి ఉండగా ఇవన్నీ పెట్టడం అటుపక్క నుంచి కనీసం గుడ్డు కూడా నెలలో ఒక్కసారిగా కూడా పెట్టడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.లాభాపేక్షతో హాస్టల్స్ నిర్వహించడం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని సమాచారం ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈహాస్టల్ విషయంలో ప్రిన్సిపాల్ వార్డెన్ విషయంలో చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సర్కారు బడి బలోపేతమే లక్ష్యం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ నూతన పాలకవర్గ ప్రధాన లక్ష్యమని కొడవటూర్ సర్పంచ్ నీల కవిత మురళి అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా వారి భాషా నైపుణ్యాలను మెరుగుపర్చడానికి రూపొందించిన లాంగ్వేజ్ అభ్యాసన దీపికలను విద్యార్థులకు అందజేసారు. సర్పంచ్ పలు అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వరూప, శివకుమార్, మాధవి, రమ్య, బాలసిద్దులు, నాగరాజు, రవి, మానస, రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహస్వామి, అంజమ్మ, యాదగిరి, కిషన్, అంకుషావలి, రఘు మూర్తి, ప్రభాకర్, సిద్దులు, తార, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి సెల్ అధ్యక్షుడిగా పిట్టల సతీష్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జనగామ బీసీ సెల్ అధ్యక్షుడిగా పిట్టల సతీష్ నియమితులయ్యారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నియామక ప్రక్రియ జరిగింది. రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్, బీసీ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆదేశాల మేరకు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ, జిల్లా ఓబీసీ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్‌లు పిట్టల సతీష్‌కు నియామక పత్రాన్ని అందజేసారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ పార్టీకి తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ భాద్యతను అప్పగించినందుకు నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ధ్యక్షురాలు ధన్వంతి పలువురు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద తల్లిదండ్రులకు వరం కళ్యాణలక్ష్మి పథకం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రాష్ట్రంలోని నిరుపేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి , షాదిముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జఫర్‌గడ్, ఐనవోలు మండలాలకు చెందిన 77 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.77, 08, 932 విలువైన చెక్కులను, 30 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.10,52,500ల విలువైన చెక్కులను పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి దరఖాస్తు చేసుకున్న రెండు నెలల్లోపే చెక్కులు అందిస్తున్నామని ఇందుకోసం ఎలాంటి లంచాలు అవసరం ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, వైస చైర్మన్ నూకల ఐలయ్య, సర్పంచులు మోహన్‌రావు, సోమయ్య, సంతోష్, హరిబాబు, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేసి గ్రామాభివృద్ధికి సహకరించాలి

ప్రజాపక్షం/ఖానాపూర్:కలిసి కట్టుగా పనిచేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఖానాపురం మేయర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. ఖానాపురం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించే వైద్యశాఖ, అంగన్‌వాడీ, మహిళా సంఘాలు, ఎంఎన్ఆర్ఈజిఎస్, హౌసింగ్ శాఖలతో సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు జవాబుదారితనంగా ఉండి ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్దిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వైద్యారోగ్యశాఖకు సంబంధించి, గ్రామీణ ప్రాంతాల్లో సుఖ ప్రసవాల కోసం గర్భిణీ స్త్రీలను చైతన్య పరచాల్సిన బాధ్యత ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లలపై ఉందని, బాలింతలకు పోష్టిక ఆహారం అందించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధిచి దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారులకు నిర్మాణాలను బట్టి వెంటనే ఆన్



లైన్ చేసి వారి ఖాతాలో డబ్బులు పడేటట్లు చూడాలని అన్నారు. గ్రామంలోని ఏడు అంగన్‌వాడీ సెంటర్లలలో టీచర్లు, ఆయాలు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి, ప్లే స్కూల్స్ నిర్వహించాలని, విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా మెనూ ప్రకారం అందించాలని సూచించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో పని కోరేవారికి తప్పని సరిగా పని చూపించి, దినసరి కూలి అదేవిధంగా చూడాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్‌పై దీన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరిగే పనులను ప్రజలకు వివరించి వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. మహిళా సంఘాల వివోఏ(సిఏ)లు బ్యాంకుల ద్వారా, ప్రభుత్వం ద్వారా వచ్చే రుణాలను ఎలాంటి లాభపేక్ష లేకుండా అందించాలని, ఉల్లాస్ ప్రోగ్రాం కింద నిరక్షర్యాసులకు విద్యను అందించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వారికి రక్షణ కల్పించే చట్టాల గురించి గ్రామంలో మహిళా సంఘాలకు, బాలికలకు అవగాహన కోసం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. శాఖల వారీగా మహిళల భద్రత కోసం కమిటీలు వేసి అప్పిలు అధికారులను నియమించాలని అన్నారు. సమావేశానికి రానటువంటి అధికారులకు వివరణ కోసం నోటీసులు పంపాలని కార్యదర్శి సుప్రజకు సర్పంచ్ దాసరి రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సట్ల సుప్రజ, హౌసింగ్ ఏఈ నవీన, చైల్డ్ అండ్ ఉమెన్ ప్రొటెక్షన్ అధికారి హారిక, వివోఏలు, అంగన్‌వాడీ టీచర్లు, ఈజిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/రాయపర్తి:ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెరికేడు, జగన్నాథపల్లి, దుబ్బతండా, సన్నూరు, గన్నారం, కేశపురం, తేట్టేకుంట, గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టై, బెల్టు, టీషర్టు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, ధనిక భేదం చూపించకుండా అందరూ సమానమే అని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూడా ఒకే యూనిఫామ్ ఉండాలనే ఉద్దేశ్యంతో టీషర్టు, టై, బెల్టులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దీనితో విద్యార్థుల్లో అందరూ సమానమే అనే భావం నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటిసి మాజీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షుడు భూక్య సురేందర్ రాథోడ్, మండల నాయకులు రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద ఐత రాంచందర్, సాయి గౌడ్, సంకినేని ఎల్లస్వామి, గారే నరేష్, చందు సతీష్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన శ్రీకృష్ణ హాస్పటల్ డైరెక్టర్స్



ప్రజాపక్షం/రాయపర్తి:రాయపర్తి గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన గారే సహేంద్ర బిక్షపతిఇని గురువారం హన్మకొండ శ్రీ కృష్ణ పిల్లల హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శేషు మాధవ్, డాక్టర్స్ రాజ్ కుమార్, కమ్రాన్, గారె కరుణాకర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిసి రిజర్వేషన్లు పెంచకుండానే మున్సిపల్ ఎన్నికలా?



ప్రజాపక్షం/వరంగల్: బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండానే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికిప్రభుత్వం సిద్ధమవడం బిసిలకు ద్రోహం చేయడమే నని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు,7 కార్పొరేషన్ లలో ఒకే విడత ఎన్నికలు నిర్వహించడానికి ఈ నెల 16 న తుది ఓటర్ల జాబితా ప్రకటించి 20 న ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగబోతున్నయనే వార్తలు వెలువడుతున్నాయన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచిన త ర్వాతనే ఎన్నికలు జరుపుతామని పదే పదే ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో బిసి రిజర్వేషన్లపై చర్చిస్తామని చెప్పిన సీఎం, ప్రధాన ప్రతిపక్షం, ఏ పార్టీ కూడా బిసి రిజర్వేషన్ల ఊసే ఎత్తలేదన్నారు. బిసి రిజర్వేషన్ల పై శాసనసభలో 9 నెలల క్రితం ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి పంపించి రాష్ట్ర ప్ర భుత్వం చేతులు దులుపుకుంటే, కేంద్రంలోని బిజెపి ప్ర భుత్వం ఈ బిల్లులపై స్పందించకుండా బిసిలకు తీరని అ న్యాయం చేసిందన్నారు. అఖిలపక్ష పార్టీల, బిసి సంఘాల ను ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు నీటిమూటలైనాయని, ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు తగిన విధంగా కేం ద్రంపై ఒత్తిడి తేవాలని, ఆ తర్వాతనే మున్సిపల్, జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికలునిర్వహించాలని డిమాండ్ చేశారు. లే నిచో పార్టీ గుర్తులపై జరిగే ఎన్నికలలో తగిన మూల్యం చె ల్లించుకోవాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## దుర్గమ్మ గుడి పండుగకు ముస్తాబవుతున్న నెక్కొండ తండా రోడ్లు



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ తండాలో ఈ నెల 12, 13 తేదీలలో జరగనున్న దుర్గమ్మ గుడి పండగను పురస్కరించుకొని గ్రామం అంతటా ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. పండగకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో రవాణాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో నెక్కొండ తండా సర్పంచ్ బానోతు రవికుమార్, ఉప సర్పంచ్ బోడ లక్పతి సారథ్యంలో ఎస్సారెస్పీ కెనాల్ భూక్య సామ్య ఇంటి నుండి కేసముద్రం మెయిన్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు జెసిబి సహాయంతో తొలగిస్తున్నారు. ఈ పనుల్లో పాలకవర్గ సభ్యులు కూడా పాల్గొని పర్యవేక్షిస్తున్నారు. దుర్గమ్మ పండగను ఘనంగా, సురక్షితంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో చేపడుతున్న ఈ చర్యలపై తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా ప్రతినిధుల కృషిని అభినందిస్తున్నారు. ప్రజాపక్షంగా సాగుతున్న ఈ అభివృద్ధి పనులు గ్రామానికి మేలు చేస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శివాజీ విగ్రహానికి నిప్పంటించిన వారిని శిక్షించాలి

ప్రజాపక్షం/రాయపరి:ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని బంధనపల్లి గ్రామంలో ప్రారంభానికి సిద్దంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఇటీవల కొంత మంది దుండగులు నిప్పు అంటించగా కొంత మేర కాలిపోయింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప భారతీయ యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు అన్నారు. పశ్చిమ భారతదేశంలో స్వతంత్ర్య రాజ్య స్థాపనకై పోరాడిన యుద్ధ వ్యూహ నిపుణుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. అలాంటి మహనీయుని విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఛత్రపతి శివాజీ



మహరాజ్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వారం రోజుల్లో పట్టుకొని శిక్షించాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్దమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు భూక్య సురేందర్ రాథోడ్, లేతాకుల రంగారెడ్డి, ఐత రాంచందర్, చిలువేరు సాయి గౌడ్, భూక్య వాలు నాయక్, భూక్య దీప్లా నాయక్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మినా, కొన్నా కూడా జైలుకే



ప్రజాపక్షం/ఖానాపూర్:ప్రజల భద్రత, ఇతర ప్రాణుల పక్షుల రక్షణ దృష్ట్యా చైనా మాంజాపై నిషేధం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలకు చైనా మాంజా కొనిపించవద్దని దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. చైనా మంజా అమ్మిన, కొనివాడిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి పండగ వేళ దుగ్గొండి సర్కిల్‌లోని ఖానాపూర్, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చైనా మాంజాపై పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నట్లు స్పష్టం చేశారు. నిషేధిత చైనా మాంజా అమ్మిన కొన్న జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. చైనా మాంజా వలన పక్షలు, వాహనదారులు తీవ్రంగా గాయపడుతూ ప్రాణాలు కూడా కోల్పోతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయని వివరించారు. చైనా మాంజా విక్రయం, వినియోగంపై సర్కిల్ వ్యాప్తంగా శాంతి భద్రత పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రత్యేక నిఘా ఉంచి రౌండ్స్ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి, ఉత్సవం విషాదం కావద్దని కోరారు. ఎవరైనా చైనా మాంజా అమ్ముతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 లేదా 8712685231కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## ప్రజా ప్రతినిధుల అప్యాయతకు నిదర్శనం

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల దీక్షకుంట్ల గ్రామ సర్పంచ్ జమాండ్ల భూలక్ష్మి అనారోగ్యంతో వరంగల్‌లోని సంరక్ష హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి హాస్పటల్‌కు వెళ్లి ఆమెను పరామర్శించడం ప్రజాపక్ష పాలనకు నిదర్శనంగా నిలిచింది. గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధుల ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



ప్రజాపక్షం/శివ్వంపేట : హాస్టల్‌లో చదువుకుంటున్న పేద విద్యార్థులం దరికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రత్యేక చొరవతో చలికి బాధలు లేకుండా ఉపశమనం కలిగిందని శివ్వంపేట ఎస్టీ హాస్టల్ వార్డెన్ సంగన్నగారి యాదయ్య అన్నారు కలెక్టర్ ఆదేశాలతో కలెక్టరేట్ కార్యాలయం నుంచి అందించిన దుప్పట్లును గురువారం ఎస్సై మధుకర్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ జిల్లాలోని హాస్టళ్లను తనిఖీ చేసిన సందర్భంలో విద్యార్థులకు చలికాలం కొంత రగ్గుల సిబ్బంది ఉందన్న విషయాన్ని గ్రహించి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతీ ఒక్కరు పుష్పగుచ్చాలు, శాలువాలు కాకుండా బ్లాంకెట్స్ తీసుకురావాలని సూచించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ జిల్లాలోని 6 ఎస్టీ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు 1100 రగ్గులను అందించి పేద విద్యార్థులకు చలికాలం బాధలను తొలగింపజేశారని అన్నారు. హాస్టల్‌లో ఉన్న పేద విద్యార్థులకు రగ్గులు అందించిన కలెక్టర్‌కు విద్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరిగౌడ్, పోలీసు సిబ్బంది విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌నాయక్, మహిపాల్, భానుప్రసాద్, హరిగోపాల్, హాస్టల్ ఏఎన్ఎం సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

యూత్ కాంగ్రెస్
అధ్యక్షులు
తుమ్మలపెల్లి సందీప్



**ప్రజాపక్షం/నర్సంపేట :** పదేండ్లు బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారంలో ఇస్తే సకాలంలో పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేసిన వారికి అభివృద్ధిపై మాట్లాడే అర్హత లే దని నర్సంపేట నియోజకవర్గ యూ టత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. 2019 లో ఆడిటోరియంకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించి 2023 వరకు ఐదేండ్లు ఎందుకు పూర్తి చేయలేకపోయారో, అది మీ అసమర్థత కాదా అదేవిధంగా అంగడిలో ఫిష్, చికెన్, మటన్, పండ్ల మార్కెట్ ను ఒకే చోట నిర్మాణం చేపడతామని పునాదులు వేసి పిల్లర్లను పోసి నిర్మాణాలు చేపట్టకుండా గాలికి వదిలేసింది మీరు కాదని విమర్శించారు. అభివృద్ధి పేరులతో శిలాఫలకాలు చేసి తూ తూ మంత్రంగా నిర్మాణాలు చేపట్టి చేతులు దులుపుకున్న మీకు అభివృద్ధిపై మాట్లాడే హక్కు ఏ మాత్రం లేదని, 2 కోట్లతో నర్సంపేట అంగడిలో 2021 మోడల్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మిణం చెప్పటి మార్కెట్ ప్రారంభించిన మీరు కూరగాయలు అమ్మే వ్యాపారులకు షాపు నెంబర్లను ఎందుకు కేటాయించ లేకపోయారో, కేవలం మీ కాంట్రాక్టర్ల లబ్ధి కోసం వెజిటేబుల్ మార్కెట్ బిల్డింగ్ నిర్మాణాలు చేపడితే అది తాగుబోతులకు, గంజాయి తాగేవాళ్లకు అండగా మారి దాదాపు నాలుగు సంవత్సరాలు నిరుపయోగంగా ఉన్నది గమనించి ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి గెలిసిన తర్వాత వెజిటేబుల్ మార్కెట్‌ను సందర్శించి కూరగాయల అమ్మే వ్యాపారులతో మాట్లాడి వెజిటేబుల్ మార్కెట్ చుట్టూ గ్రిల్స్, తలుపులను ఏర్పాటు చేసి కూరగాయలు అమ్మే వారికి షాపు నెంబర్లు ఇచ్చి కూరగాయలు అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కు మ్మరికుంట పార్కుకు నిధులు మంజూరు చేస్తే మా కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకున్న దంటూ కేసు లు వేసి కోర్టుస్టే తీసుకురావడం జరిగిందని, రెండేండ్ల మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దొంతి మా ధవరెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, బిఆర్ఎస్ పాలనలో పార్కు అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడ్డది ఎవరు నిరూపించాలని, బిఆర్ఎస్ చెందిన నాయకులు మాట్లాడుతూ ఏదైనా అంశంపై మాట్లాడే ముందు తెలుసుకొనిమాట్లాడాలన్నారు. యూత్ కాంగ్రెస్ ప్రధా న కార్యదర్శి కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సల్మాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్, కరుణాకర్, దేవ, ప్రశాంత్, శివ పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట

**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** ఖిలా వరంగల్ 38వ డివిజన్‌లో ఎన్‌పిడిసిఎల్(విద్యుత్‌శాఖ) ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ ప్రజాబాట కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. పాత స్తంభాలు, ఐరన్ స్తంభాలు, విరిగిపోయి ప్రమాదంలో ఉన్నటువంటి స్తంభాలను తీసివేసి నూతనంగా కొత్త విద్యుత్ స్తంభాలను తీసివేసి నూతనంగా కత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్‌లో ఇండ్లకు ఆనుకొని ఉన్న వైర్లను, ఇండ్ల పై నుండి వెళ్ళినటువంటి వైర్లు లూ టజుగా ఉన్నటువంటి వైర్లను సరిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు ఉన్నటువంటి చెట్లను తొలగించాలని తెలియజేయడంతో వెంటనే తొలగించిన సిబ్బంది ప్రజలకు ఎలాంటి విద్యుత్ ద్వారా అసౌకర్యం కల్గకుండా చూడాలని తెలిపారు. లూజు లైన్‌లో ఉన్న చోట పేసర్లను అమర్చడం జరిగింది. అదేవిధంగా చెట్ల కొమ్మలను నరికి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ ఏఈ రామకృష్ణ, లైన్ ఇన్‌స్పెక్టర్లు రాజయ్య, ఆదామ్ లైన్‌మెన్‌లు శ్రీనివాస్, నాగరాజు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు




**పజాపక్షం /నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని విద్యా సంస్థ కెఎస్ఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి రాజేందర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ హనుమకొండలో జవహలాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం రోజున నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో అండర్ 10 సంవత్సరంల విభాగంలో 56 సెకండ్లలో 300 మీటర్ల పరుగు పందాన్ని చేరుకొని వల్లే మోక్షిత్ బంగార పథకం సాధించినట్లు, 20 సంవత్సరముల విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ఒక నిమిషం ఏడు సెకండ్లలో చేరుకొని రజత పథకం బానోతు గణేష్ గెలుపొందినట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 18వ తేదీన ఆదిలాబాద్ లో జరగబోయే 11వ రాష్ట్రస్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు పాల్గొనబోతునట్లు వారు వివరించారు. గెలుపొందిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు చందులనుపాఠశాల చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాకేష్ అభినందించారు.

## వృద్ధులకు చేయూత

**ప్రజాపక్షం/మంగపేట :** జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాదిరాజు ప్రకాష్ రాజు రమాదేవి దంపతుల సహకారంతో ఏటూరు నాగరం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలోని పలువురు వృద్దులు ఏ ఆధారం లేని అభాగ్యులకు ఉచితంగా దుప్పట్లను పంపిణి చేశారు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్దుల ఆరోగాన్ని కాపాడటమే తమ లక్ష్యం అని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ ప్రచార కార్యదర్శి గుగ్గురి మహేష్ సభ్యులు కన్నెబొయిన సంతోష్ పానేం నర్సింహారావు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్స్ వ్యతిరేకకు సార్వత్రిక సమ్మెను జయప్రదం

**ప్రజాపక్షం/నర్సంపేట :** కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాపిత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె ప్రచారంలో భాగంగా గురువారం నర్సంపేటలో కార్మికులతో రవి మాట్లాడుతూ కార్మిక వర్గం తమ పోరాటాల ద్వారా సాధించుకున్న 43 కార్మిక చట్టాలను రద్దుచేసి నూతన నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావటం కార్మిక హక్కులను హరిచటమేనని అన్నారు. యజమానులకు కార్పొరేట్ అధిపతులకు పెట్టుబడిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చే ఈ లేబర్ కోడ్స్ దేశంలోని 45 కోట్ల మంది సంఘటిత, అసంఘటితరంగాల కార్మికులను కట్టు బానిసలుగా మార్చుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు యూనియన్ ఏర్పాటు హక్కు వేతనాలను పెంచకపోతే సమ్మె చేసే హక్కును కాలరాసే లేబర్ కోడ్స్ భారత రాజ్యాంగ విరుద్ధమైనవి అని అన్నారు. వీటిని రద్దు కో రుతూ అన్ని వర్గాల కార్మికులు ఫిబ్రవరి 12న తమ ని రసనను తెలియజేయాలని రవి పిలుపునిచ్చారు. టియుసిఐ వరంగల్, హనుమకొండ జి ల్లాల అధ్యక్షుడు అడ్డూరి రాజు, జిల్లా కమిటీ సభ్యులు తులాలు , కట్టయ్య, మనోహర్, రాజేందర్, పాషా, ఖలీల్, రవి, లింగయ్య పాల్గొన్నారు.

## పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పిఆర్‌టియు తెలంగాణ 2026వ సంవత్సరం వాల్ క్యాలెండర్ టేబుల్ క్యాలెండర్ ల అవిష్కరణ కార్యక్రమంను పిఆర్‌టియు టిఎస్ మంగపేట మండల శాఖ అధ్యక్షులు చందా భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పోదెం మేనక ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి మద్దెల నాగేశ్వరరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాసర్ల రమేష్ పోదెం కేశవరావు జిల్లా బాధ్యులు బోదేబోయిన నర్సింగరావు ఈసం అనసూర్య మండల బాధ్యులు చేరాల రాజేశ్వరరావు క్రాంతి కుమార్ మాధురి దేవి సినియర్ కార్యకర్తలు పెనక సత్యనారాయణ గద్దల నరసింహులు నాగేందర్ వెంకటేశ్వర్లు అనంతరావు రాందా స్ రమేష్ పాల్గొన్నారు.

## దాత్రుత్వం చాటుకున్న లింగాల సర్పంచ్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** లింగాల గ్రామ పంచాయతీ పరిధిలో లింగాల నుండి బోటి లింగాల వరకు ప్రధాన రోడ్లకు ఇరువైపులా చెత్త చేదారం తో పేరుకపోవడంతో వాటిని ట్రాక్టర్ తో లెవెలింగ్ ప నులు చేపట్టారు అనంతరం లింగాల సర్పంచ్ మొగి శిపల్లి రవీందర్ మాట్లాడుతూ మూల మలుపు ల వ ద్ద తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని రోడ్డు ప్రక్కల ఎత్తు తక్కువలు వుండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయిని వాహనదారుల కు పెద్ద సమస్యగా మారింది అని ఈ మార్గం ద్వారా మేడారంకు తరూచు వేలాది వాహనాలు వెళ్ళుతుంటాయని వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అని అయిన అన్నారు దీని ద్వారా రహదారి భద్రత మెరుగుపడి ప్రమాదాల ముప్పు తగ్గుతుంద ని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చాపల సురేష్ ఊకె ప్రసాద్ తదితరులు పాల్గొనారు.

## మంగపేట ఉన్నత పాఠశాలలో ఆహారోత్సవం

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ వైద్యాశాఖ ఆహారోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డా అఖిల సూపర్వైజర్ ముత్తమ్మ ఏఎన్ఎం శిరీష ఆశా కార్యకర్త ఎస్ దేవేంద్రమ్మ పాల్గొని పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రాముఖ్యత సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరం పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు చిన్న వయస్సు నుంచే మంచి ఆహార అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు అలాగే ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలు ఊబకాయం జీర్ణసంబంద సమస్యలు రక్తహీనత ఆలసట తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడగడం ద్వారా తమ ఆసక్తిని చూపా రు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని నిర్వహకులు తెలిపారు.

## టిఎస్, యుటిఎఫ్ క్యాలెండర్ , డైరీ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/నర్సంపేట :** టిఎస్, యుటిఎఫ్ క్యాలెండర్ , డైరీలను మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య , జెడ్పిహెచ్ఎస్ గుర జాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నర్సంపేట మండ ల ంలోని జెడ్‌పిహెచ్ఎస్ గురజాల పాఠశాల ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థను సంరక్షించుకోవడానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలనిఅన్నారు. విద్యార్థిని విద్యార్థుల సర్వ తోముఖాభివృద్ధికి సదా కృషి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ , డైరీలు ఉపా ధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటాయని విద్యాశాఖ సంబంధిం చిన అన్ని జీవోలు సర్వీస్ నిబంధనలు సవివరంగా ఉంటాయని వి వరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎండి రాయ బోస్, ప్రధాన కార్యదర్శి కుమార్ స్వామి, ఉపాధ్యక్షులు చంద్రకళ, అర్జియా, కోశాధికారి అర్జున్ సాగర్, కార్యదర్శులు చంద్రశేఖర్, రమేష్, రాజు, రాంబాబు, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యయన బిసి కమిటీ

సభ్యుడిగా మల్లేష్ తడిగొప్పుల

**ప్రజాపక్షం/నర్సంపేట :** తెలంగాణ జాగృతి రాష్ట్ర బిసి అధ్యయన కమిటీ సభ్యుడిగా నర్సంపేట మండలం మాధన్నపేటకు చెందిన మల్లేష్ నియమించారు. ఈ సందర్భాంగా మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీగా రూపుదిక్కునే దిశగా అడుగులు వేస్తోందని, పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుమారు 30 అంశాలకు కూడిన అధ్యయన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిసిల సమస్యలు, రాజకీయాల్లో వారి వాటా భవిష్యత్ రాజకీయాల్లో వారి యొక్క పాత్ర అనే వివిధ అంశాల పైన సమగ్రంగా అధ్యయనం చేయడం కొరకై ఆరుగురు సభ్యులతో కూడిన బిసి అధ్యయన కమిటీలో తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న నా పట్ల నమ్మకం ఉంచి కమిటీలో సభ్యుడిగా చేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అంశాలన్నింటినీ కూడా భవిష్యత్తులో చేయబోయే రాజకీయ పార్టీ మేని ఫెస్టోలో చేర్చే విధంగా ఉండాలని సుబ్బండ వర్గాల ఆమోదం పొందే విధంగా లోతుగా అధ్యయనం చేయాడం జరుగుతుందన్నారు.

## అర్ ఇటిక్యాల శాంతప్ప మహారాజ్ ఆరాధన ఉత్సవాలు



**ప్రజాపక్షం/రేగోడ్:** మండలం కేంద్రంలో శ్రీ శ్రీ శాంతప్ప మహారాజు గారి 69వ వార్షికోత్సవ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అర్ ఇటిక్యాల గ్రామస్తులు తెలిపారు గ్రామంలో శాంతప్ప మహారాజ్ ఆలయంలో 10న భజన కార్యక్రమాలు 11న ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య మహాకౌలాస్ పీఠాధిపతి మల్లికార్జున శివచార్య మహాస్వామి మల్లన్న గుట్ట మహారాజ్ బసవ లింగ అవధూత మహారాజ్ దుద్యాల సర్వేశ్వరపురం మహారాజ్ అంబికా శివయోగి స్వాచి ముఖ్య అతిథులు పాల్గొంటారని తెలిపారు

## మాజీ సిఎం కెసిఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వచ్చే నెల నుండి ప్రారంభం కానున్న సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ సిఎం కెసిఆర్‌కు మంత్రులు సీతక్క, కొండసురేఖ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం ఫామ్‌హౌస్‌కు చేరుకున్న మంత్రులను మాజీ సిఎం కెసిఆర్ దంపతులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ప్రభుత్వ పరంగా జాతరకు ఆహ్వానించిన మంత్రులు కెసిఆర్‌కు శాలువా కప్పి మేడారం పత్రికతో పాటు లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా తమ ఇంటికి వచ్చిన మంత్రులకు కెసిఆర్ దంపతులు సాదరంగా ఆహ్వానించి పసుపు కుంకుమ,చీర తాంబులాలతో అతిథిమర్యాదలు చేశారు.

## గూడూరు మండలంలో మొసలి

### పాకాల చెరువులో వదిలిన అటవీశాఖ అధాకారులు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలో మొసలి కలకలం రేపింది.గురువారం గూడూరు మడలం సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని భూక్య దసరు తండాకు వెళ్లే రాళ్లవాగు పక్కన ఉన్న రోడ్డుపై రాత్రి గ్రామస్తులకు మొసలి కనిపించింది. పోలం పనుల నిమిత్తం వెళ్లున్న తండా యువకులు దీనిని గమనించి అప్రమత్తమై యువకులు చేపలవలతో మొసలిని బంధించారు. అనంతరం విషయాన్ని గూడూరు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఘటన స్తలానికి చేరుకున్న ఫారెస్టు అధికారులు యువకులు నుండి మొసలిని స్వాధీనం చేసుకుని సురక్షితంగా పాకాల చెరువులో వదిలేశారు.దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు వీడ్కోలు సన్మానం

### నల్గొండ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లి బి. చంద్రశేఖర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా సమర్థవంతమైన సేవలందించి ప్రజల మన్ననలు పొందిన బి. చంద్రశేఖర్ నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ కావడంతో జిల్లా యంత్రాంగం ఆయనకు కలక్టరేట్లోని ఆడిటోరియంలో ఆత్మీయ విడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి (డివైఎస్ఓ) ఖసీ బేగ్, జిల్లా అటవీ శాఖ అదికారి శ్రీదర్‌రావు లను కూడా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా అభివృద్ధి లో వీరందరూ కీలక పాత్ర పోషించారని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ చంద్రశేఖర్ గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా అదనపు కలెక్టర్‌గా బాద్యతలు నిర్వహిస్తూ సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి విశేష సేవలందించారని ప్రశంసించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా ,శాంతియుతంగా వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం సాదిస్తూ ప్రజాస్వామ్యవ్యవస్థ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. అలాగే డివైఎస్ఓ ఖాసీం బేగ్ ,అటవీశాఖ, అదికారి శ్రీదర్‌రావు, అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో వివిధ శాఖల అదికారులు సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు పాంగు ,మాధురి , సబ్‌కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు వివిధ శాఖల ఉద్యోగులు వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లోఎన్నికల నియమాలను పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



**ప్రజాపక్షం/రామాయంపేట:**త్వరలో జరుగబోయె మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. గురువారం రామాయంపేటలో పర్యటించిన ఆయన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూంలను ఆర్డీవో రమాదేవితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూంలో భద్రపరుచనున్న బ్యాలెట్ పేపర్ల యొక్క భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, మూడు అంచెల భద్రత, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ సరఫరా తదితరు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కౌంటింగ్ హాల్‌లో ఏర్పాటు, సిబ్బంది కూర్చునే విదానం, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, కంట్రోల్ రూం ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఓట్ల లెక్కింపు పూర్తిగా పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రజినికుమారి, మున్సిపల్ కమీషనర్ దేవేందర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 ఏర్పాట్లపై సమావేశం



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**ఈ నెల 18 నుండి 23 వరకు నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ పెయిర్ ఏర్పాట్లపై రామచంద్రాపురం మండలం కొల్లూరు లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఈ ఆర్జీ డైరెక్టర్ రమేష్, సంగారెడ్డి జిల్లా అడిసనల్ కలెక్టర్ పాండు జిల్లా విద్యాదికారి వెంకటేశ్వర్లు హాజరై ముందస్తు ఏర్పాట్లను కమిటీ వారీగా అధికారుల ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శనంలో దక్షిణ భారతదేశానిక చెందిన ఆరు రాష్ట్రా నుంచి విద్యార్థిని,విద్యార్తులు గైడ్ టీచరు పాల్గొనన్నున్నారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీఈ ఆర్జీ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ సౌత్ ఇండియా సైన్స్ ఫేయిర్ నిర్వహణ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిరీ కంటే భిన్నంగా ఉంటుందని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థులు భాషలు, ఆహారపు అలవాట్లు సాంస్కృతిక భిన్నత్వలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమ నిర్వహణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ మన జిల్లాలలకు వచ్చిన ఈ ప్రతిష్టాత్మక అంత రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించాల్సిన భాద్యత అందరిపై ఉందని అధికారులు సమన్వయంతో పని చేయాలని పలు సూచనలు చేశారు. గత 30 రోజులుగా పకడ్బందీ ప్రణాళిక తో సైన్స్ పెయర్‌ను విజయవంతం చేసేందుకు జిల్లా నోడల్ అధికారి లింబాజీ, జిల్లా సైన్స్ అదికారి సిద్దారెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గెజెటెడ్ ప్రధానోపాద్యాయులు మండల విద్యాదికారులు కృషి చేస్తున్నారని జిల్లా విద్యాధికారి తెలిపారు. ఈ సమావేశంలో గాడియం స్కూల్ ఏజిఎం ప్రభాకర్ రెడ్డి,నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ తదితర విద్యాశాఖ అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వ కర్మ సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హత్నూర:**హత్నూర మండంలోని నస్తీపూర్ కాలనీలో రామాలయంలో గురువారం దౌల్తాబాద్ విశ్వ కర్మ సంఘం క్యాలండర్ దౌల్తాబాద్ సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వ కర్మ సంఘం వారు ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు వెళ్తే శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం నిర్మాణం కోసం స్థలం ఇవ్వడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిదంగా ఆలయ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కూడా చేస్తామని దౌల్తాబాద్ సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు తెలిపారు. అనంతరం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి నరసింహ చారి మాట్లాడుతూ సంఘం సభ్యులు కలిసి కట్టుగా ఉండి ముందుకు సాగలన్నారు. భవిష్యత్తులో సామాజిక కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షుడు శేఖర్ చారి కార్యదర్శి సత్యనారాయణ నస్తీపూర్ సర్పంచ్ ప్రమీల సాయిలు సర్పం చ్‌ంకటేష్, విశ్వకర్మ, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో క్రికెట్ పోటీల నిర్వహణ

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ వెనుక గ్రౌండ్‌లో మండల స్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నారు. గ్రామీణ యువతలో దాగి ఉన్న కీడా ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి జట్లు పాల్గొననున్నాయి. విజేతలకు నగదు బహుమతులు అందించడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించనున్నారు. యువతను మత్తు పదార్థాలు, చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఈ క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహాకులు తెలిపారు.

## అనంత్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కృష్ణ మూర్తి

**ప్రజాపక్షం/కొండాపూర్:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని గుంతపల్లి గ్రామానికి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన బీఆర్ఎస్ యువ నేత పడమటి అనంత్‌రెడ్డి ని బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగి భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అదిరోహించాలని ఆకాంక్షించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ అనంత్ రెడ్డి తనను సన్మానించిన కృష్ణ మూర్తి సిరిగిరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరి పట్నం రాజు, ప్రవీణ్‌రెడ్డి హరితదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు నెక్కొండ నుండి బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు రోజు రోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి మేడారానికి నేరుగా ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని భక్తజనులు కోరుతున్నారు. నెక్కొండ మండలంతో పాటు పరిసర గ్రామాల నుండి ప్రతి రెండేళ్లకోసారి వేలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివెళ్తుంటారు. అయితే సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయివేట్ వాహనాలపై ఆధారపడాల్సి రావడం వలన అదనపు ఖర్చుతో పాటు భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారు వాపోతున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు స్థానిక ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి స్పందించి నెక్కొండ నుండి నేరుగా మేడారం జాతరకు బస్సు సౌకర్య కల్పిస్తారని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆర్‌టిసి అధికారులు నెక్కొండ మండలం నుండి ప్రత్యేక బస్సులు నడిపించాలని భక్తులు కోరుతున్నారు. మేడారం జాతర లాంటి మహత్తర గిరిజన సంస్కృతిక వేడుకకు ప్రభుత్వ స్థాయిలో రవాణా సౌకర్యం కల్పించడం ప్రజాపక్షంగా నిలిచే నిర్ణయమని వారు అభిప్రాయపడుతున్నారు.

## వల్లంపట్లలో 11వ శతాబ్దపు అరుదైన గణపతి విగ్రహం లభ్యం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామంలో పునర్నిర్మాణం జరుగుతున్న దేవాలయం సమీపంలో పురాతన శిల్పాలున్నట్లు కొత్త తెలంగాణ చరిత్రబృందం పరిశోధక సభ్యుడు సామలేటి మహేశ్ వెల్లడించారు. వల్లంపట్లలో అరుదైన 5 అడుగుల చతర్భుజ గణపతి శిల్పం ఏంతోప్రత్యేకమన్నారు. లలితాసనంలో ఆసీనుడైన గణపతి పరహస్తాలతో పరశువు, పుష్పం, నిజ హస్తాలతో విరిగిన దంతం, కుడుములతో ఎడమవైపు తిరిగున్న తొండంతో, పొట్టమీద నాగబంధంతో మూషికవాహనుడైన అగుపిస్తున్నారన్నారు. వెనుక వైపు పుష్పం, భుజంపై నుండి జంధ్యం కనిపిస్తున్నాయి. ఈవిగ్రహం అలంకరణ శైలి. శిల్ప రూపం రిత్యా 11వ శతాబ్ధం చాలక్యాల కాలం నాటిదని తెలుస్తుంది. అరుదైన కనిపించే గణపతి శిల్పం ఈ గ్రామంలో కన్పించడంతో ఈ ప్రాంతంలో కాలముఖ శైవం. గాణపత్యం విస్తరించి ఉంటాయని చెప్పవచ్చు.

# రోడ్డు భద్రత అవగాహన... ఐబి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ

### రోడ్డు భద్రతే లక్ష్యం .ప్రాణాల రక్షణ ముఖ్యం

### టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి

**ప్రజాపక్షం / సంగారెడ్డి:**జాతీయ రహదారి భద్రత మసోత్సవం సందర్భంగా గురువారం జిల్లా రవాణా శాఖ ఆద్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐబి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో వివిధ బైక్ షోరూం లకు చెందిన ఉద్యోగులు సిబ్బంది ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్మల జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రానాలు చాలా విలువైనవని నిర్లక్ష్యంతో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లి దండ్రులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి భాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. డివిస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ నిబంధనలను క్రమశిక్షణతో పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ సిట బెల్ట్ వినియోగం తప్పని సరి కావాలని తెలిపారు. జిల్లా రవాణా అధికారి అరుణ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సంలో భాగంగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు రోడ్డు భద్రత పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాహనదారులు ట్రాపిక్ నిబందనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి అరుణ డివిస్పీ సత్తయ్యగౌడ్, రవాణా శాఖ సభ్యులు ,తాహెర్, సంబందిత అధికారులు సిబ్బంది వివిధ బైక్ షోరూం ల ఉద్యోగులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఎం వి ఐ యోగేశ్వర జాదవ్

**హుస్నాబాద్ :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబందనలు పాటించి ప్రమాదాలను నివారించాలని మోటార్ వెకిల్ ఇన్స్‌పెక్టర్ యోగేశ్వర్‌జాదవ్ వాహనదారులను కోరారు. గురువారం అయన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవం సందర్భంగా పట్టణంలో అటోర్యాలీ నిర్వహించారు. జనవరి 1 నుండి 31 1 2026 వరకు నిర్వహించే సడక్‌సురక్ష అభియాన్ కార్యక్రమాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎం వి ఐ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు తన వాహనానికి సంబందించి అన్ని ప్రతాలను వెంట ఉంచుకోవాలని , వాహనదారుడు చిన్న పిల్లలకు వాహనాలను ఇచ్చిన వారికి ఏమైన ప్రమాదాలు జరిగితే వాహనదారుడిపై కేసు నమోదు చేయబడుతుందని అన్నారు. అందు వల్ల పిల్లకు వాహనాలు ఇవ్వడం నేరమనిఅన్నారు. అలాగే ప్రతి ఒక్కరు హెల్‌మెట్ ధరించాలని కొరారు. అనుకొకుండ రహదారుల్లో జరిగిన ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమిక చికిత్స చేసి వారిని అందుబాటులో ఉన్న అసుపత్రిలో చేర్చన వారి లాంటి కేసులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ ఐ పాకాల లక్ష్మ రెడ్డి, అర్టీవో అధికారి సిరిసిల్ల వెంకట్, రవిందర్, ట్రాఫిక్ కానిస్టెబుల్ , అటోడ్రైవర్లు పాల్గోన్నారు.




# దృష్టి లోపం గల వారికోసం ప్రత్యేక గ్రంథాలయం ప్రారంభం

### కలెక్టర్ పి . ప్రావీణ్యా




**ప్రజాపక్షం/సంగారెడి:** దృష్టి లోపం ( విజవల్లీ చాలెంజ్డ్ ) గల వారికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లాలో ఆంధుల శ్రవణ గ్రంథాలయం ( సౌండ్ లైబైరీస్త ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మహిళా శిశు వికలాంగుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో గురువారం ఆంధుల శ్రవణ గ్రాంథాలయాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శాసన సభ్యులు చింతా ప్రబాకర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యలతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సౌండ్ లైబ్రరీ ద్వారా దృష్టి లోపం గల వారు కంప్యూటర్ వినియోగం ,పుస్తక పఠనం ,ఇంటర్కెట్ బ్రౌజింగ్ వంటి కార్యకలాపాలను స్వయంగా నిర్వహించగలరని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్ వేర్ సహాయంతో కంప్యూటర్ ను పూర్తి స్థాయిలో ఆపరేట్ చేయడం చదువు ,అభ్యసం, డాక్యుమెంట్ల వినియోగం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చాని పేర్కొన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల సీతానగరంలో ప్రమాదవశాత్తు గడ్డివం దగ్ధమైన సంఘటన గురువారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే గూడూరు మండలం సీతానగరం గ్రామానికి చెందిన కొమండ్ల రమణారెడ్డి కొమండ్ల స రేందర్ రెడ్డిలకు చెందిన సుమారు 5 ఎకరాల గడ్డివాము మధ్యాహ్నం రెండు గంటలకు ప్ర మాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. దీంతో ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఫైర్ స్టేషన్ నుండి వాహనం వచ్చేసరికి పూర్తిగా గడ్డివం కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

# రోడ్డు సమస్యను పరిష్కరించాలని మాజీ చైర్మన్ వినతి

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:**సిద్దిపేట పట్టణంలోని మూడవ వార్డు రాజేంద్రనగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని ఆక్రమించారని, ఆ రోడ్డు సమస్యను పరిష్కరించాలని సిద్దిపేట మాజీ చైర్మన్ రాజనర్స్‌కు రాజేంద్రనగర్ కాలనీవాసులు గురువారం వినతి పత్రం అందజేశారు. సుమారు 20 సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్‌లో ఫ్లాట్ల వెంచర్ చేశారని,అప్పుడు వెంచర్ చేసినపుడు ప్రధాన రహదారిగా పాత కలెక్టరేట్ నుండి ఫ్లాట్ నెంబర్ ఒకటి నుండి ప్రధాన రోడ్డు చూపించి ప్లాట్లను అమ్మినారని,ప్రస్తుతం చాలా వరకు రహదారిని ఆక్రమించారని,ఫ్లాట్ నెంబర్ ఒకటి నుండి ఆరవ ఫ్లాట్ వరకు సగం రోడ్డు ఆక్రమించారని,ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని వెంచర్ మ్యాప్‌లో సూచించిన విధంగా 24 ఫీట్ల రోడ్డును సరిచేసి సిసి రోడ్డు వేయగలరని మాజీ చైర్మన్ రాజనర్స్‌కు విన్నవించుకున్నారు. కాలనీ ప్రధాన రహదారినే ఆక్రమించారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ రాజనర్స్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎంఎల్‌ఏ హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి రోడ్డు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు,స్థానిక కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డి,రాజేంద్రనగర్ కాలనీ అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, సభ్యులు రవీందర్‌రెడ్డి,రాజిరెడ్డి, సుదర్శన్,స్వామిరెడ్డి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నర్సిరెడ్డి, పభాకర్‌వర్మ ,రాంరెడ్డి,సత్యం తదితరులు పాల్గోన్నారు.



# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ ఫెస్టివ్



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** విద్యార్థినిలు చదువులో రాణిం చి, నిర్దేశించుకొన్న లక్ష్యాన్ని చేరుకొని ఉపాధి పొందే స్థాయి నుండి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో గురువారం కామర్స్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తోపాటు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని,ఆ రంగంలో తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలన్నారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఉపాధి పొందాలనుకొనే శిక్షణ కోసం అందులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల పుడ్ ఐటమ్స్‌ను అతిథులు పరిశీలించారు. ఈ సమావేశంలో రిటర్డ్ ప్రిన్సిపాల్ పాపయ్య, ఆర్‌సిటి డైరెక్టర్ గేమునాయక్, సువర్ణ దేవి,రాములు, శంకరాచార్యులు తదితరులు పాల్గోన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామ శివారులోని తుర్కవాణి కుంటలో వ్యక్తి గల్లంతు అయ్యాడు. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ఒడిశాకు చెందిన పురు బోకర్ (50) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి నీట మునిగాడు. విషయం పోలీసులకు తెలుపడంతో ఫైర్ రెస్క్యూ సిబ్బంది ఎస్సై మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కుంటలో వెతికారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కమార్ బదిలీ

### సిపిగా సాదన రశ్మీ పెరుమాళ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ డిఐజీ పదోన్నతి పొందటంతో హైదరాబాద్‌కు జాయింట్ కమిషనర్ బదిలీ అయ్యారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాదన రశ్మీ పెరుమాళ్ నియమితులైనారు. విజయ్‌కుమార్ ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ అధికారిగా పనిచేస్తున్నారు. సిద్దిపేట పోలీస్‌కమిషనర్‌గా విజయ్‌కుమార్ మూడు నెలల్లో సిద్దిపేటలో తన మార్కును చూపించారు. ముఖ్యంగా డ్రంక్ డ్రైవ్ పకడ్బందీగా పనిచేసి 10 వేల జరిమాన విధించటంతో మద్యం సేవించటానికి భయపడేస్థితికి తెచ్చారు. పోలీసు అధికారులు సివిల్ కేసులో తలదూరిస్తే వారిపై చర్యలు చేపట్టారు. అవినీతికి పాల్పడ్డ కోర్టు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఇసుక అక్రమ రవాణ, రియల్ ఎస్టేట్ వ్యాపారుల మోసాలను అణచివేశారు. పట్టణంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. కేవలం మూడు నెలల్లోనే పేదలకు న్యాయం చేయటంతో సిపి విజయ్‌కమార్ ప్రజల మన్నలు పొందారు. సిపి విజయ్‌కుమార్ బదిలీ కావటంతో మంచి అధికారి త్వరగా బదిలీ అయ్యారని బాధను వ్యక్తం చేస్తున్నారు. అలగే కొత్త అధికారి రశ్మీ పేరుమాళ్ 2019 బ్యాచ్ అధికారి మంచి అధికారిగా గురిపు పొందారు.

# రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యాక్షులుగా హనుమంతరావు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యాక్షుడిగా మండల పరిధి ఏదుల్లాపూర్ సర్పంచ్ కల్లూరి హనుమంతరావు నియమితులయ్యారు. అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాప అధ్యక్షులు భూమన్నయాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఆశాదీప్‌రెడ్డి అందజేసినట్టు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌లు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించడంలో తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం క్రిష్ణకిశోర్‌రెడ్డి, తొర్రూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోశ్‌తో పాటు పలువురు కలిశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీనాక్షి నటరాజన్‌తో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం క్రిష్ణకిశోర్‌రెడ్డి, తొర్రూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోశ్‌తో పాటు పలువురు నాయకులు భేటీ అయ్యారు. గత 15 నెలలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలతో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతోందని, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలను మీనాక్షి నటరాజన్ దృష్టికి నేతలు తీసుకెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు, కార్యకర్తలను పక్కన పెట్టి బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన నాయకులకు ప్రాధాన్యం కల్పించడం వల్ల పార్టీ బలహీనపడుతోందని నేతలు వివరించారు.